
www.prajasakti.com
ప్రజాశక్తి
మంగళవారం 26 మార్చి 2024
5
తిరుపతి




హోలీ వేడుకల్లో జిల్లా ఎస్‌పి



ప్రజాశక్తి - తిరుపతి సిటి

విధుల నిమిత్తం తిరుపతి జిల్లాకు వచ్చిన బిఎస్ఎఫ్ బలగాలను కుటుంబ సభ్యులుగా భావించి, అన్నీ తానై, వారితో మమేకమై స్థానిక బిఎస్ఎఫ్ క్యాంపులో జిల్లా ఎస్పీ కష్ణ కాంత్ పటేల్ సోమవారం ఘనంగా హోలీ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటూ విధుల నిమిత్తం మన జిల్లాలో ఉంటున్న బిఎస్ఎఫ్ బలగాలలో, ఆత్మస్థైర్యాన్ని నింపాలనే ముఖ్య ఉద్దేశంతో ఈరోజు వారితో కలిసి హోలీ పండుగను కోలాహలంగా జరుపుకున్నామన్నారు. బిఎస్ఎఫ్ కమాండెంట్ మురళి, అసిస్టెంట్ కమాండెంట్లు సంజీవ్, గౌరీ శంకర్, డీఎస్పీలు భాస్కర్ రెడ్డి, సురేంద్ర రెడ్డి, రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.



కుప్పానికి ప్రత్యేక మ్యానిఫెస్టో

- మోడల్ టౌన్‌గా తీర్చిదిద్దుతాం
- రూ.100 కోట్ల వ్యయంతో శిల్పారామం
- సొంత నియోజకవర్గానికి బాబు 'వరాలు'



భారీగా విచ్చేసిన టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో, కుప్పం

'కుప్పం అంటే నేను, నేనంటే కుప్పమనే గుర్తుకొస్తుంది.. ఆ విధంగా 35 ఏళ్లు ఆదరించారు. ఎనిమిదోసారి పోటీ చేస్తున్నా. లక్ష మెజార్టీ లక్ష్యంగా పనిచేస్తున్నారు. లక్ష మెజార్టీ తీసుకురండి, వైసిపి అభ్యర్థికి డిపాజిట్లు కూడా రాకూడదు. ఆ విధంగా రేయింబవళ్లు పనిచేయండి. మీ బాధ్యత నేను తీసుకుంటా.' అని సొంత నియోజకవర్గమైన కుప్పంలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు పార్టీ కార్యకర్తలు, నాయకుల మధ్య ఎన్నికల శంఖారావాన్ని పూరించారు. నియోజకవర్గానికి ప్రత్యేక మ్యానిఫెస్టోను ప్రకటించారు. రాష్ట్రమంతా రెండింతల అభివృద్ధి చేస్తే, కుప్పానికి మూడింతలు చేస్తానన్నారు. హైదరాబాద్‌నుంచి బెంగుళూరుకు ప్రత్యేక విమానంలో వచ్చిన చంద్రబాబునాయుడు, రోడ్డు మార్గంలో కుప్పంకు చేరుకున్నారు. సోమవారం ఉదయం నియోజకవర్గ పార్టీ ముఖ్య నేతలతో అంతర్గత సమావేశం నిర్వహించారు. మహిళలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. అనంతరం బస్టాండ్ సమీపంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఎన్నికల శంఖారావం పూరించారు.

'కుప్పాన్ని ఎడ్యుకేషన్, నాలెడ్జి హబ్‌గా తీర్చిదిద్దుతా. కుప్పంలో ఇంజినీరింగ్ కాలేజీ తీసుకొస్తా. ప్రతి ఊరికి రోడ్డు, నీళ్లు ఇస్తా. బెంగుళూరు నుంచి నాలుగు లైన్స్ ఎక్స్‌ప్రెస్ లైన్ నిర్మిస్తా. చిత్తూరు జిల్లాలోనే కుప్పంను విద్యా కేంద్రంగా వర్ధిల్లేలా చేస్తా. బెంగుళూరు నుంచి, ఇతర ప్రాంతాల నుంచి కుప్పంకు వచ్చి చదువుకునేలా చేస్తా. రామకుప్పం నుంచి తమిళనాడుకు, కుప్పం నుంచి కృష్ణగిరికి, కుప్పం - బెంగుళూరుకు అనుసంధానం చేస్తా. అన్ని కులాలకు కమ్యూనిటీ సెంటర్లు నిర్మిస్తా.. వంద కోట్ల వ్యయంతో శిల్పారామం నిర్మించి, గ్రానైట్‌ను సద్వినియోగం చేసుకునేలా ఏమందిరానికైనా దేవున్ని ఇక్కడనుంచే తయారుచేసేలా చూస్తా. 150 పడకల ఆస్పత్రిని 300 పడకలుగా చేస్తా. పాలారును పూర్తి చేసి హంద్రీనీవా నీరు ప్రతి ఎకరాకు నీళ్లు వచ్చేలా బాధ్యత తీసుకుంటా. ఈ 35 ఏళ్లలో జరిగిన అభివృద్ధి ఓ ఎత్తయితే, రాబోయే ఐదేళ్లలో మరో ఎత్తు. ఇక్కడ చదవుకున్న విద్యార్థులకు విదేశాల్లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగాలు ఇప్పించి వర్క్‌ఫ్రం హోం అవకాశం కల్పిస్తా. ప్రశాంతమైన కుప్పంలోఎపుడూ పచ్చదనం ఉండాలి. అయితే వైఎస్ఆర్ హయాంలో అరాచకం రాజ్యమేలింది. పుంగనూరుకు చెందిన పెద్దిరెడ్డి హవా, దౌర్జన్యం అక్రమాలుపెరిగాయి. అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డీతో సహా చెల్లిస్తా. కుప్పంకు వచ్చిన మొదట్లో రోజుకు వెయ్యి లీటర్ల పాలు ఉత్పత్తి అయ్యేది. ప్రతి ఇంటికి సీమ ఆవులు రెండు ఇచ్చి రోజుకు నాలుగు లక్షల లీటర్ల పాలు ఉత్పత్తయ్యేలా చూశా. భవిష్యత్‌లో పది లక్షల లీటర్లు తీసుకొచ్చేలా ప్రణాళిక ఉంది. కుప్పం నియోజకవర్గానికే ప్రత్యేకమైన మ్యానిఫెస్టో తయారు చేసి, ఆ ప్రకారం అభివృద్ధి చేస్తా. రాష్ట్ర వ్యాప్తంగా రెండింతలు అభివృద్ధి చేస్తే, కుప్పంలో మూడింతలు చేస్తా. కుప్పంలో పండిన పంటలకు గిట్టుబాటు ధర తెచ్చుకునేలా అన్ని మండలాల్లో కోల్డ్ స్టోరేజీలు నిర్మిస్తా. ఐదేళ్ల క్రితం ఇక్కడ పండించిన కూరగాయలు ఎగుమతి చేసుకునేలా విమానాశ్రయం తీసుకురావాలని చూశా. అప్పుడు సాధ్యం కాలేదు. మళ్లీ అధికారంలోకి వస్తే కుప్పంకు విమానాశ్రయం తీసుకొస్తా' అన్నారు. వ్యవసాయాధారిత పరిశ్రమలు తీసుకొచ్చి, రైతులనే పారిశ్రామికవేత్తలను చేస్తానన్నారు. వేదికపై చిత్తూరు పార్లమెంట్ ఎంపి అభ్యర్థి దుగ్గిమళ్ల ప్రసాద్‌రావు, కుప్పం ఇన్‌ఛార్జి, ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్, పిఎస్ మునిరత్నం, గౌనివారి శ్రీనివాసులు, చిత్తూరు పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు సిఆర్ రాజన్, డాక్టర్ సురేష్, చంద్రశేఖర్, డాక్టర్ వెంకటేష్, రాజ్‌కుమార్, గోపీనాథ్ పాల్గొన్నారు

కంట తడిపెట్టిన సుగుణమ్మ

ప్రజాశక్తి - తిరుపతి టౌన్



తిరుపతి మాజీ ఎంఎల్ఎ ఎం.సుగుణమ్మ పట్టు వదలకుండా 'టిక్కెట్' కోసం అభ్యర్థిస్తూనే ఉన్నారు. సోమవారం మీడియా ఎదుట ఆమె నివాసంలో సుగుణమ్మ, మనవరాలు కీర్తి కన్నీటి పర్యంతమయ్యారు. మీడియాతో మాట్లాడుతూ తిరుపతి ఎంఎల్ఎ అభ్యర్థి ఆరణి శ్రీనివాస్ కాకుండా, స్థానిక అభ్యర్థికి టిక్కెట్ ఇస్తే తమకు ఏమాత్రం అభ్యంతరం లేదన్నారు. జనసేన ఎంఎల్ఎ అభ్యర్థి చిత్తూరు వైసిపి ఎంఎల్ఎ కావడాన్ని తిరుపతి నియోజకవర్గ ప్రజలు జీర్ణించుకోవడం లేదన్నారు. తన కుటుంబం రాజకీయాల నుంచి వచ్చిందని, వ్యాపారాలు చేసి, కాంట్రాక్టులు చేసి పైకి రాలేదన్నారు. తిరుపతి అభ్యర్థి విషయంలో ఎన్నో సర్వేలు చేశారని, ఆ సర్వేల్లో తనకే ఎక్కువ అనుకూలంగా ఓట్లు వచ్చాయన్నారు. ఏదిఏమైనా తిరుపతి నగరంలో అసెంబ్లీకి, పార్లమెంట్‌కు వైసిపి నుంచి వలస వచ్చిన వారే అభ్యర్థులు కావడం గమనార్హం. వైసిపిలో తనకు అన్యాయం జరిగిందని, జనసేన నాయకులు అండగా నిలిచారన్నారు. కపిలతీర్థంలో దర్శనం చేసుకుని జీవకోన నుంచి ప్రచారం చేయనున్నట్లు తెలిపారు. జనసేన జిల్లా అధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్ మాట్లాడుతూ పార్టీ నాయకత్వం ఆరణి శ్రీనివాసులును కూటమి అభ్యర్థిగా తమ ముందు ఉంచిందని, అందరినీ సమన్వయ పరచుకుని గెలిపించుకుంటామన్నారు. ఈ సమావేశంలో బీగాల అరుణ, మధులత, కీర్తన, బాలసుబ్రమణ్యం రెడ్డి పాల్గొన్నారు. అయితే టిడిపి ముఖ్య నేతలు దూరంగా ఉండటం గమనార్హం.

అందరినీ కలుపుకుపోతా : ఆరణి శ్రీనివాసులు

తిరుపతి సిటి : తిరుపతిలో ఈనెల 27వ తేదీ నుంచి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తానని జనసేన టిడిపి బిజెపి కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఓ ప్రైవేట్ హోటల్లో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జనసేన అభ్యర్థిగా తనను ప్రకటించారని, మూడు పార్టీల కలయికతో విజయం సాధిస్తానన్నారు. తిరుపతిలో అన్యాయం, అక్రమాలు, టిడిఆర్ బాండ్లు, గంజాయి రూపుమాపుతానన్నారు.



కూటమి ప్రెస్‌మీట్‌లో టిడిపి శ్రేణులు దూరం

1 నుంచి రైల్వే టిక్కెట్ డిజిటల్ పేమెంట్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

దక్షిణ మధ్య రైల్వే అధికారులు ప్రయాణికులకు శుభవార్త చెప్పారు. ఇకపై రైల్వే టిక్కెట్ కౌంటర్లోనూ డిజిటల్ పేమెంట్లకు అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు. రైల్వే ప్రయాణికులు క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్, క్యూ ఆర్ కోడ్ స్కానర్, యూపీఐ ద్వారా టికెట్ కోసం చెల్లింపులు చేయొచ్చు. డిజిటల్ పేమెంట్ల విధానాన్ని ప్రోత్సహించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు రైల్వే శాఖ తెలిపింది. ఫస్ట్ ఫేస్ లో భాగంగా సికింద్రాబాద్ డివిజన్ లో ఉన్న 14 స్టేషన్లో ఉన్న 31 కౌంటర్ల వద్ద ఈ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సదుపాయాన్ని ముఖ్యంగా డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించేలా రైల్వే శాఖ అడుగులు వేసింది. జనరల్ బుకింగ్ కౌంటర్‌లో ఉన్న క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి సెకన్ల లోనే ట్రైన్ టికెట్ పొందేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. పిఎన్ఆర్ స్టేటస్ను తెలుసుకోవచ్చు, టికెట్లను క్యాన్సిల్ వంటి సేవలను పొందొచ్చు. వాయిస్ కమాండ్ల ద్వారా ఈ సదుపాయాలను పొందొచ్చు.

అక్రమ మద్యం పట్టివేత

కారు సహా 60 బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి - నాగలాపురరం



సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో అక్రమంగా తరలుతున్న 60 మద్యం బాటిళ్లను నాగలాపురం ఎక్సైజ్ ప్రత్యేక ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆదివారం రాత్రి పట్టుకున్నారు. ముందస్తు సమాచారం మేరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గోపీకృష్ణ ఆదేశాల మేరకు ఎస్ఐ శశిధర్ ఆధ్వర్యంలో మండలంలోని వజ్జవారి కండ్రిగ గ్రామంలో కాపుగాశారు. ఆ మార్గంలో వచ్చిన కారును తనిఖీ కోసం పోలీసులు ఆపగా స్పీడు పెంచి వెళ్లిపోయారు. అనుమానం వచ్చి కారును అడ్డగించారు. పొంతన లేని సమాధానం చెప్పడంతో కారు తనిఖీ చేయగా మద్యం బాటిళ్లు బయటపడ్డాయి. కారుతో సహా 60 కర్నాటక మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ లక్షపైనే ఉంటుంది. అయితే ఇందుకు సంబంధించి వివరాలను నాగలాపురం ఎక్సైజ్ అధికారులకు మీడియాకు వెల్లడించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. కేసు నుంచి తప్పించాలని అధికార పార్టీ నుంచి ఒత్తిడి వస్తున్నట్లు సమాచారం. దీంతో మీడియాకు సమాచారం ఇవ్వకుండా ఎక్సైజ్‌పోలీసులు మొహం చాటేసినట్లు తెలుస్తోంది.



తిరుపతిలో మార్వాడి యూనివర్సిటీ ఆఫీసు ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ గుజరాత్ రాష్ట్రానికి చెందిన మార్వాడి యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయాన్ని అక్షర ఎడ్యుకేషనల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో తిరుపతిలో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మార్వాడి యూనివర్సిటీ సిఎస్ఈ హెడ్ ఆఫ్ ద డిపార్ట్మెంట్ కనాల్ వగేల ముఖ్యఅతిథిగా హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుజరాత్ రాష్ట్రంలో నాక్ ఏ ప్లస్ గ్రేడ్ కలిగి, సామాన్యులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న ఏకైక విద్యాసంస్థ మార్వాడి అని తెలియజేశారు. 480 పైచిలుకు కంపెనీలు 15 విదేశీ యూనివర్సిటీలతో ఒప్పందం కుదుర్చుకున్న ఏకైక విద్యాసంస్థని తెలిపారు. అక్షర ఎడ్యుకేషనల్ సర్వీసెస్ మేనేజింగ్ డైరెక్టర్ కన్యాపురి శ్రీనివాస్, డైరెక్టర్ బి కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

పకడ్బందీగా ఎన్నికల ప్రక్రియ : కలెక్టర్

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

సార్వత్రిక ఎన్నికల-2024 ఏర్పాట్లు పగడ్బందీగా జరగాలని జిల్లా కలెక్టర్ లక్ష్మి శ పోలింగ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన పట్టణంలోని స్కిట్ కళాశాలలో స్ట్రాంగ్ రూమ్ ఏర్పాట్లను పరిశీలించారు. అదేవిధంగా పట్టణంలోని 95, 96, 97 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. తదనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు -2024 నేపథ్యంలో అధికారులు బాధ్యతగా వారి విధులపై పూర్తిస్థాయి అవగాహనతో పనిచేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్ లో అన్ని ఏర్పాట్లును పూర్తి చేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలకు తరలించే ఈ వీ ఎంలు, వీ వీ ప్యాట్ లు భద్రపరిచే స్ట్రాంగ్ రూములు, అక్కడ నుంచి కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లే రూట్ మ్యాప్ భద్రత అంశం దష్టిలో పెట్టుకొని తగు ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. శ్రీకాళహస్తి ఈఆర్ఓ ఆర్డీఓ రవి శంకర్ రెడ్డి, తహ్డాశీల్దార్ జనార్దన్ రాజు, బి ఎల్ వోలు పాల్గొన్నారు.



పోలింగ్ బూత్‌ల్లో ఎన్నికల ఏర్పాట్లు పరిశీలన

విద్యా పరిశోధన కేంద్రంగా...


'అక్షర' దీపం వెలిగిస్తున్న 'ఎంఎంబిజి'

వీళ్లకు చదువు రాదు, వీళ్లు చదువుకు పనికిరారు, వీళ్లకు చదువు చెప్పలేము అనే వాళ్లను అక్కున చేర్చుకుని వారిని ప్రతిభవంతులుగా తీర్చిదిద్దడంలో ఆయనకు ఆయనే సాటి. చదువులో వెనుకబడిన వారిలో మేథోశక్తిని పెంపొందించేదుకు స్లేట్ ప్యాటర్న్‌ను తన పరిశోధనల ద్వారా రూపొందించి, విద్యార్థుల చేతిరాతను అందంగా మార్చుతున్నారు. తాను కనిపెట్టిన ప్యాటర్న్‌కు 2023 ఏప్రిల్‌లో పేటెంట్ పొందారు. తిరుపతి అన్నారావు సర్కిల్ సమీపంలో 2014లో బాస్కర్‌రాజు ఎడ్యుకేషనల్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ సెంటర్‌ను స్థాపించి, తెలుగు, ఇంగ్లీషు, హిందీ బాషలపై విద్యార్థులు పట్టుసాధించేలా తన పరిశోధన అంశాల ద్వారా అందిస్తున్నారు.

ప్రజాశక్తి-తిరుపతి సిటి

'విద్య విజ్ఞానాన్ని పంచాలి... విలువలను పెంచాలి.. విద్య వ్యాపారం కాదు వికాసం' అని నమ్మారు చదువుల డాక్టర్ సంగరాజు భాస్కర్‌రాజు. నమ్మడమే కాదు.. శాస్త్రీయంగా నిరూపించారు.. ఎంతోమంది చిన్నారులను పరిశీలించారు.. పరిశోధించారు.. ఫలితాలను రాబట్టారు..ప్రస్తుతం వేలాదిమందికి చదువుల జ్ఞానాన్ని పంచి పెడుతున్నారు.. మేక్ మై బేబీ జీనియస్ విద్యాసంస్థను పరిశోధనా కేంద్రంగా నిలిపారు డాక్టర్ సంగరాజు భాస్కర్‌రాజు. సాధారణ రైతు కుటుంబంలో పుట్టి, కుటుంబంలో విషాద ఘటనలు చవి చూసి, అనేక ఒడిదుడుకులు, ఆర్థిక ఇబ్బందులు, మానసిక ఒత్తిడి ఉన్నా సంకల్ప బలంతో వెనకడుగు వేయలేదు. ఎన్ని అడ్డంకులు ఎదురైనా లక్ష్యాన్ని వీడలేదు. చదువుపైనే రీసెర్చి చేశారు. సులభంగా, అర్థవంతంగా చదువును ప్రతి ఒక్కరికీ దగ్గర చేయాలనే దృఢ సంకల్పంతో 'అక్షర' దీపం వెలిగిస్తున్నారు. బట్టీ చదువులు వద్దని, పిల్లల్ని ర్యాంకుల యంత్రాలుగా మార్చొద్దని శాస్త్రీయ పద్ధతిలో చైతన్యవంతులను చేస్తున్నారు. 'అక్షర' దీపం వెలుగులో తమ పిల్లల్ని విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దిన భాస్కర్‌రాజుకు తల్లిదండ్రుల దీవెనలు విజ్ఞాన శిఖరాలను అధిరోహించేలా చేస్తున్నాయి. భాస్కర్‌రాజు పరిశోధన కేంద్రం (ఎంఎంబిజి) గురించి, విద్యార్థుల్లో విద్యాభివృద్ధిపై తల్లిదండ్రులే తమ అభిప్రాయాలను వెల్లడించారు. అవి వారి మాటల్లోనే....

ఒత్తిడిలేని విద్య : నాగరాజు, రిటైర్డ్ సాఫ్ట్‌వేర్, తిరుపతి



విద్యార్థులపై ఒత్తిడిలేని విద్యను అందిస్తున్నారు భాస్కర్‌రాజు. నేను 850 రూపాయల వేతనంతో ఉద్యోగంలో చేరి, 2 లక్షల 70వేల రూపాయలు వేతనంతో రిటైరు అయ్యాను. ఉద్యోగ రిత్యా ఈజిప్టు, యుఎస్ఎ, ఇరాక్, యురేనేషియా, తదితర దేశాలు తిరిగాను. తర్వాత తిరుపతిలో స్థిరపడ్డాను. దేశ విదేశాలు తిరగడంతో నా బిడ్డలకు తెలుగు బాష సరిగా రాలేదు. ఎంఎంబిజి గురించి తెలుసుకుని మా బిడ్డలను ఇక్కడ చేర్చాను. తెలుగు, ఇంగ్లీషు, హిందీ బాషల్లో అనతికాలంలోనే మంచి ప్రావీణ్యం సంపాదించారు. నేను తిరిగిన దేశాల్లో ఎక్కడా ఇలాంటి క్రమబద్ధమైన, ప్రణాళిక బద్ధంగా విద్యార్థులను మెప్పించే రీతిలో విద్యను అందించే సంస్థలు లేవు.

మా పాపకు కంటిసైట్ పోయింది : స్నేహలత, మెడికల్ ఉద్యోగి, తిరుపతి



గత ఏడాది ఓ అసోసియేషన్ మీటింగ్‌పై ఎంఎంబిజి వేదికగా జరిగిన సమావేశానికి హజరయ్యాను. ఆ సమావేశంలో బాస్కర్‌రాజు కుమార్తె అశ్విని హ్యాండ్‌రైటింగ్ కోర్సుపై అవగాహన కల్పించారు. దీంతో స్ఫూర్తిపొందిన నేను సమ్మర్ క్యాంప్‌లో ఎంఎంబిజి ప్రత్యేక తరగతులకు మా కుమార్తెను పంపాను, పాపకు చదువుపై శ్రద్ధపెరిగింది. చిన్నతనం నుంచే మా పాపకు కంటిచూపు సమస్య ఉంది. పెద్ద పెద్ద డాక్టర్లు పరిశీలించి 25 ఏళ్ల వరకే సైట్ ఉంటుందని, ఆ తరువాత ఆపరేషన్ చేయాలని తేల్చి చెప్పారు. ఎంఎంబిజిలో మా పాప చేరిన తర్వాత కొన్ని రోజులకు కంటి అద్దాల అవసరం లేకుండా పోయింది. డాక్టర్లకు చూపిస్తే పాపకు సైట్ లేదని తేల్చారు. అక్షర దీపమే కాదు, కంటి వెలుగును ప్రసాదించారు.

పిల్లల్లో కాన్ఫిడెన్స్ పెంచుతున్నారు : వెంకట్, ఎస్‌బిఐ మేనేజర్, తిరుపతి



నేను ఎస్‌బిఐ ఉద్యోగి. సాధారణ బదిలీల్లో భాగంగా రకరకాల ప్రాంతాల్లో పనిచేయాల్సి వచ్చింది. ఏడాదిన్నర క్రితం తిరుపతికి మకాం మార్చాం. పిల్లల చదువు కోసం అన్వేషణ చేశాను. ఎంఎంబిజి గురించి తెలుసుకుని బాస్కర్‌రాజును సంప్రదిస్తే మొదట్లో కుదరదన్నారు. రెండో సారి కలిస్తే సరేనన్నాడు. తెలుగు చదవడం సక్రమంగా రాని మా బాబు ఇప్పుడు సంస్కృత శ్లోకాలు చెబుతున్నాడు. భగవద్గీతను అవలీలగా చదివేస్తున్నాడు. గతంలో ఏలూరు సిఆర్ రెడ్డి స్కూల్‌లో చదివిన మా బాబు, ఇప్పుడు దానికి మిన్నగా తయారయ్యాడు. ఇంతటి శాస్త్రీయ పద్ధతిలో విద్యను బోధించే విద్యాసంస్థ తిరుపతిలో ఉండటం నగర వాసుల అదృష్టమనే చెప్పాలి.

పిల్లల దగ్గర నేర్చుకుంటున్నాం : షర్మిల, గృహిణి, తిరుపతి




మేము చెన్నయ్‌లో నివశిస్తున్నాం. ఇటీవల తిరుపతికి రావాల్సి వచ్చింది. తెలుగు మా ఇంటిలో పెద్దవాళ్లు కాస్త మాట్లాడగలరు. చదవడం, రాయడం అసలు రాదు. మా పిల్లలకు తెలుగు, ఇంగ్లీషు, హిందీ బాషలను నేర్పించాలని బావించి ఎంఎంబిజిలో చేర్పించాం. ఇప్పుడు వారు మాకు తెలుగు రాయడం, చదవడం నేర్పిస్తున్నారు. చాలా సంతోషంగా ఉంది.

భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడంలో సాటి : హరిప్రసాద్, చిరు ఉద్యోగి, తిరుపతి



పిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయడంలో సంగరాజు బాస్కర్ రాజు ఆయనకు ఆయనే సాటి. డిగ్రీ డిస్కంటిన్యూ అయిన నేను మా పిల్లలకు మంచి విద్యను అందించాలని, తిరుపతి మొత్తం జల్లెడ పట్టాను. బాస్కర్‌రాజు గురించి, తెలుసుకుని, ఆయన స్కూల్‌లో మా పిల్లలను చేర్పించాను. మా పిల్లల భవిష్యత్తుపై ఇప్పుడు నాకు చింత లేదు. ఎంతో మంది తల్లిదండ్రులు ఆయనకు రుణపడి ఉంటారు.

విలువలతో కూడిన విద్య అవసరం : ఉమాపతి, న్యాయవాది, తిరుపతి



భావిబారత పౌరులైన విద్యార్థులకు విజ్ఞానాన్ని అందించే, విలువలతో కూడిన విద్య అవసరం. ఆ దిశగా భాస్కర్‌రాజు అహర్నిశలు కృషి చేస్తున్నారు. 20 సంవత్సరాలుగా ఆయన నాకు తెలుసు. ఆయనపై నమ్మకంతోనే మా బాబును ఎంఎంబిజిలో చేర్చాను. 3 నెలల్లోనే భగవద్గీత శ్లోకాలను అనర్గళంగా అప్పజెప్పుతున్నాడు. కరోనా వంటి సమయంలో చదువుకాలాన్ని నష్టపోయిన విద్యార్థుల్లో సైతం మానసిక స్థైర్యాన్ని నింపి, వారిలో కాన్ఫిడెన్స్ పెంచి, విజ్ఞాన వంతులుగా తీర్చిదిద్దుతున్నారు.

వచ్చే ఏడాది నుంచే మ్యాథ్స్, సైన్స్‌పై పట్టుసాధిస్తాం -సంగరాజు బాస్కర్‌రాజు, స్లేట్ ఫ్యాటర్న్ సృష్టికర్త




ఇప్పటి వరకు ఇంగ్లీషు, హిందీ, తెలుగు బాషపై మా విద్యార్థులు మంచి ప్రావీణ్యం సాధించారు. వచ్చే ఏడాది నుంచి మాకుమాత్రమే సాధ్యమైన పరిశోధన అంశాల ద్వారా సులభమైన రీతిలో మ్యాథ్స్, సైన్స్ సబ్జెక్టుల్లో సైతం పట్టుసాధించేలా విద్యార్థులకు తర్ఫీదు ఇస్తాం. రాబోవు విద్యా సంవత్సరంలో 3, 4, 5, 6 తరగతి చదివే విద్యార్థులను పదో తరగతి పరీక్షలను రాయించేందుకు కనీసం 30 నుంచి 50 మంది విద్యార్థులను అందుకు సిద్ధం చేశాం.

ఎస్వీయూలో న్యాయ విద్యార్థుల సంబరాలు

ప్రజాశక్తి - క్యాంపస్

శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో ఐదు సంవత్సరాల న్యాయవిద్యను ప్రవేశపెట్టి పది సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా మంగళవారం జరిగే న్యాయ కళాశాల ఉత్సవాలకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ వైవి చంద్రచూడ్ ముఖ్యఅతిథిగా పాల్గొననున్నట్లు కళాశాల ఇన్చార్జ్ డీన్ ఆచార్య వీఆర్సీ కష్ణయ్య వెల్లడించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఆటపాటలతో కేరింతలతో సోమవారం సాయంత్రం పరిపాలన భవనం ఎదుట చిందులేశారు. దేశ అత్యున్నత స్థాయి న్యాయవ్యవస్థ అధిపతి అయిన సుప్రీంకోర్టు జడ్జ్ జస్టిస్ వైవి చంద్ర చూడ్ ఈ కార్యక్రమానికి అతిథిగా రావడం విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపింది ఈ సందర్భంగా వారం రోజులుగా విద్యార్థులు ఆటల పాటల పోటీలలో తోపాటు, కీస్ వంటి కాంపిటీషన్ పోటీలలో తీవ్రంగా శ్రమిస్తున్నారు ఇందులో భాగంగా పరిపాలన భవనం ఎదుట సాయంత్రం గంటన్నర సేపు విద్యార్థులు వివిధ జాతీయ ఇన్స్పిరేషనల్ సంఘాలకు డాన్సులు వేసి అలరించారు. దేశంలోనే ఎంతో ప్రతిష్టాత్మకమైన శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయానికి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి హాజరు కావడం పట్ల ఎస్వీయూ ఉపకులపతి ఆచార్య వంగిమల శ్రీకాంత్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఎస్వీయూ విద్యార్థులు చక్కగా క్రమశిక్షణతో, నిబద్ధతతో చదువులలో ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు.



రక్తదాన శిబిరం ప్రారంభం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: యంగ్ మైండ్స్ టెక్నాలజీ సొల్యూషన్స్ అనే స్టార్టప్ కంపెనీ వారు (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ)లో భాగంగా తమ ఉద్యోగులతో బ్లడ్ డొనేషన్ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎస్పి కృష్ణ కాంత్ పటేల్ హాజరై రక్తదాన శిబిరం ప్రారంభించారు. స్థానిక బాలాజీ కాలనీలో సోమవారం ఈ రక్తదాన శిబిరం ద్వారా సేకరించిన దాదాపు 35 యూనిట్లు రక్తాన్ని రక్షణ బ్లడ్ బ్యాంకుకి ఎస్పీ సమక్షంలో ఆ కంపెనీ సీఈఓ అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సమాజ సేవ కోసం ముందుకు వచ్చిన యంగ్ మైండ్స్ టెక్నాలజీ సొల్యూషన్స్ కంపెనీ యాజమాన్యాన్ని, ఉద్యోగులను అభినందించారు. దాతలకు సర్టిఫికెటందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి భాస్కర్ రెడ్డి, సిఐలు శ్రీనివాసులు, జయ నాయక్, ఎస్ఐ బాలకృష్ణ, యంగ్ మైండ్స్ టెక్నాలజీ సొల్యూషన్స్ సీఈవో వినయ్, ఆపరేషన్స్ మేనేజర్ రైని, మార్కెటింగ్ మేనేజర్ కిరణ్ కుమార్, హెచ్ఆర్ శివతేజ, రక్షణ బ్లడ్ బ్యాంక్ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి, బ్లూ కోల్ట్స్ సిబ్బంది, స్టార్ట్ అప్ కంపెనీ సిబ్బంది పాల్గొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : స్థానిక బాలాజీ నగర్‌లోని ప్రగతి సేవా సంస్థ కార్యాల యంలో పేదలకు సోమవారం నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి దాతగా పోణకా అది శేషారెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు మల్లికార్జున్ రెడ్డి వ్యవహరించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కడి వేటి చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథాన్ని అలవరచు కోవా లన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ జి చంద్ర శేఖర్, కార్యవర్గ సభ్యులు కరిముల్లా, ప్రభాకర్, రాము, కుమార్ నాయుడు, వెంకటేశ్వర్లు, పెంచలయ్య, ముని ప్రసాద్ , నాగరాజు పాల్గొన్నారు.

టీడీపిలో చేరిక



టిడిపిలో చేరుతున్న పలువురు నాయకులు

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని టీడీపి కార్యాలయంలో చిల్లకూరు మండల పరిధిలోని ముత్యాల పాడు, తిక్కవరం, తోణు కు మాల గ్రామ సర్పంచులు శెనగ హరిత, త్రివిక్రమ్ భూపతి , తిక్కవరం గ్రామ ఉప సర్పంచి ఆవుల ప్రభాకర్, సీనియర్ నాయకులు పేజ్జాయి ప్రవీణ్ కుమార్ రెడ్డి, దువ్వూరు రాజశేఖర్ రెడ్డి, దువ్వూరి లింగారెడ్డి, వీరు సునీల్ కుమార్, నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఆ పార్టీలో చేరారు. గూడూరు ఎమ్మెల్యే టీడీపి అభ్యర్థి సునీల్ కుమార్ వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ గెలుపునకు కృషి చేయాలన్నారు. చంద్ర బాబు తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో చిల్లకూరు మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, తెలుగు పార్టీ సీనియర్ నాయకులు సన్నా రెడ్డి వెంకట రమణా రెడ్డి, ఎదనపర్తి భాస్కర్ రెడ్డి, నెల బల్లి భాస్కర్ రెడ్డి, గుండాల శ్రీనివాసులు, పాల్గొన్నారు.

శ్రీకాళహస్తి రూరల్: శ్రీకాళహస్తి నియోజక వర్గ శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి స్వగ్రామం నుంచి వైసిపిలో కందాటి రాఘవ రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి నియోజక వర్గం టిడిపి ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి, తల్లి బొజ్జల బృందమ్మ సమక్షంలో సుమారు 30 కుటుంబాలు సోమవారం టిడిపి తీర్థం పుచ్చుకున్నాయి. వీరికి బొజ్జల బృందమ్మ పార్టీ కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బొజ్జల రిషితా రెడ్డి, తులసి రామిరెడ్డి, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

పుత్తూరు టౌన్ : రూరల్ మండలం పరమేశ్వర మంగళం పంచాయతీ కైలాసపురం బూత్ కనం మిట్టకు చెందిన 20 మంది యువకులు టిడిపిలో చేరారు. నగరి నియోజకవర్గ టిడిపి ఉమ్మడి అభ్యర్థి గాలి భాను ప్రకాష్ టిడిపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పార్టీ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ చిత్తూరు పార్లమెంటరీ ఉపాధ్యక్షులు గంజి మాధవయ్య, రూరల్ ఉపాధ్యక్షులు బాలాజీ, యువకులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



పెళ్లకూరులో ప్రచారం నిర్వహిస్తున్న నెలవల విజయశ్రీ

పెళ్లకూరు: మండలంలోని కొత్తూరు గ్రామంలో సోమవారం సాయంకాలం మండల టిడిపి ప్రెసిడెంట్ సంచి కృష్ణయ్య ఆధ్వర్యంలో సూళ్లూరుపేట టిడిపి శాసనసభ అభ్యర్థి నె లవల విజయశ్రీ ప్రచారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు మురళి రెడ్డి మాట్లాడుతూ మీ గ్రామంలో ఇప్పటివరకు చేసిన అభివృద్ధి టిడిపి హయాంలో జరిగిందని, చంద్ర కృష్ణయ్య మాట్లాడుతూ అరాచక పాలన పోయి అభివృద్ధి పాలన రావాలంటే నె లవల .విజయశ్రీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇన్ చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, రమేష్ నాయుడు, డి .ప్రసాద్ నాయుడు, మధు నాయుడు, నాగేంద్ర రెడ్డి, కే. శివకుమార్, గంగ రాజ్ నాయుడు, యుగంధర్, హరి నాయుడు, వెన్నెల్ల కె.వి నాయుడు, వట్టికుంట . శేఖర్ నాయుడు, జి రామకృష్ణ, జి శ్రీనివాసులు వెంకటాచలపతి, ఏడుకొండలు, నరేంద్ర పంచాయతీ , మండల స్థాయి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

తిరుపతి(మంగళం): రాష్ట్రంలో నేడు మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, యువత ఉపాధి అవకాశాలు లేకుండా వ్యసనాలకు బానిసై తప్పుదోవ పడుతున్నారని చంద్రగిరి నియోజకవర్గ టిడిపి తెలుగు మహిళా నాయకురాలు పులివర్తి సుధా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం సాయంత్రం మంగళం పరిధిలోని రఘువీరపురం గ్రామపంచాయతీలో స్థానిక మహిళలతో సమావేశం నిర్వహించారు. నియోజకవర్గ పరిధిలో మహిళల రక్షణ, ఉపాధి కల్పన అనే రెండు అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఇళ్ల పోరాట కమిటీ నాయకులు స్థానికంగా ఇల్లు ఇవ్వాలని పులివర్తి సుధా రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. టిడిపి ప్రభుత్వం వచ్చిన వెంటనే ఉమ్మడి రెడ్డి పల్లె పంచాయతీలో ఇళ్ల పట్టాలు పొందిన వారందరికీ స్థానికంగానే ఇళ్ల స్థలాలు చూపుతామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో టిడిపి తిరుపతి రూరల్ మండలం అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మహిళా అధ్యక్షురాలు రామాంజినేని మహేశ్వరి, నాయకులు ఈశ్వరయ్య, గోపీనాథ్, గాజుల రమణ, సురేష్, చంద్ర, చెన్నరాయప్ప, గోవిందరాజులు, ఇళ్ల స్థలాల కమిటీ నాయకులు వేణుగోపాల్, బాదుల్లా, మోదిల్లా, గణేష్, వెంకటేష్, ప్రకాష్, ఆదినారాయణ, విజయ శాంతి, కుసుమ పాల్గొన్నారు.

బుచ్చినాయుడు కండ్రిగ: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం బుచ్చినాయుడు కండ్రిగ మండలంలో టిడిపి సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కోనేటి ఆదిమూలం మండల కేంద్రంలోని వేణుగోపాలపురం, నెల వాయి, బుచ్చినాయుడు కండ్రిగ గ్రామాలలో ఆదివారం పర్యటించారు. నాయకులు, కార్యకర్తలను కలసి పార్టీ గెలుపునకు బత్తుగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు మాజీ జెడ్పిటిసి సుధాకర్ నాయుడు, కన్నయ్య నాయుడు, మనోహర్ నాయుడు, సురేష్ బాబు, జయశంకర్, మల్లికార్జున్ నాయుడు, చెంగయ్య, మురళి, గురప్ప నాయుడు, ధనుంజయులు నాయుడు, వేణు నాయుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయానికి 100 ఫ్యాన్లు వితరణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి: స్థానిక శ్రీకాళహస్తీశ్వరాలయానికి తిరుపతికి చెందిన రాయలసీమ ఏజెన్సీ అధినేత ఉష సోమవారం రూ.1.50 లక్షలు విలువజేసే 100 సీలింగ్ ఫ్యాన్లను వితరణగా అందించారు. వేసవికాలం శ్రీకాళహస్తీశ్వరాలయానికి విచ్చేసే భక్తుల సౌకర్యార్థం ఫ్యాన్లను వితరణ చేశారని ఉష తెలిపారు. అనంతరం దాత కుటుంబానికి ఆలయ మర్యాదలతో స్వామి అమ్మవార్ల దర్శనం చేయించారు. ఆలయ పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు పర్యవేక్షించారు.

మొదలైన మద్యం కేసులు.. గ్రామాల్లో వేధింపులు

టిడిపి జిల్లా కార్యదర్శి సముద్రాల సుధాకర్ నాయుడు

ప్రజాశక్తి- బుచ్చి నాయుడు కండ్రిగ: రానున్న ఎన్నికల్లో తాము అధికారంలోకి రాకుండా అడ్డుకోవడంలో భాగంగా అధికారులతో కేసులు నమోదు చేస్తున్నారని టిడిపి తిరుపతి జిల్లా కార్యదర్శి సముద్రాల సుధాకర్ నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ప్రభుత్వ మద్యం దుకాణాల వద్ద పర్యవేక్షణలో ఉన్న సిబ్బంది ద్వారా సమాచారం అందుకుంటున్న సెబ్ సిబ్బంది దాని కాపి తనిఖీలు నిర్వహించి అక్రమ కేసుల్లో ఇరికిస్తున్నారని ఆరోపించారు. పోలింగ్ కేంద్రాల వద్ద బలంగా నిలబడే ప్రత్యేకంగా వారిని టార్గెట్ చేస్తున్నారని తెలిపారు. అధికార పార్టీ నాయకులు మాటలు నమ్మి అధికారులు వేధించడం దారుణమన్నారు.

స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి : డిఎస్పి

ప్రజాశక్తి -ఏర్పేడు: స్వచ్ఛందంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని డిఎస్పి భవ్య కిషోర్ అన్నారు. మండలంలోని కందాడు గ్రామంలో రేణిగుంట డిఎస్పి భవ్య కిషోర్, ఏర్పేడు సిఐ శ్రీరామ శ్రీనివాస్ ఆధ్వర్యంలో 2024 ఎన్నికల ప్రవర్తన, నియమావళి గురించి వివరించారు. ప్రజలు నిర్భయంగా స్వచ్ఛందంగా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలని విధంగా సదస్సు ఏర్పాటు చేసుకొని స్థానిక సమస్యలపై అవగాహన కల్పించారు.

స్పీడ్ బ్రేకర్లకు మరమ్మతులు చేయండి

- లేకుంటే వాహనాల రాకపోకలు అడ్డుకుంటాం.. - రాచపాలెం గ్రామస్తుల హెచ్చరిక



మరమ్మతుకు గురైన స్పీడ్ బ్రేకర్

ప్రజాశక్తి -సత్యవేడు: తమ గ్రామం నుంచి శ్రీసిటీకి అధిక వేగంతో వాహనాలు వెళుతూ క్షణక్షణం భయాందోళనకు గురిచేస్తున్నాయని స్పీడ్ బ్రేకర్లకు మరమ్మతులు చేయకుంటే వాహనాల రాకపోకలను అడ్డుకుంటామని పెద్ద ఈటిపాకం పంచాయతీ రాచపాలెం గ్రామస్తులు హెచ్చరించారు. పివిపురం పంచాయతీ నుంచి కంకర లారీల తాకిడి విపరీతంగా పెరిగిపోయిందని, దీనికి తోడు సత్యవేడు నుంచి శ్రీ సిటీకి వెళ్లే వాహనాలు అధిక మయ్యాయన్నారు. ఈ నేపథ్యంలో రాచపాలెంలో కనీసం రోడ్డు దాటా లన్నా రోడ్డుకిరువైపులా నడవాలన్నా భయాందో ళనతో వెళ్లాల్సి వస్తోందని వాపోయారు. సుమారు నాలుగు మాసాల క్రితం రాచపాలెంలో ప్రత్యామ్నాయ పాఠశాల అందుబాటులోకి వచ్చిందని, గ్రామం నుంచి, దళితవాడ నుంచి పిల్లలు పాఠశాలకు రోడ్డు దాటుకుని వెళ్లాల్సి వుందన్నారు. పాఠశాలకు సమీపంలో ఉన్న స్పీడ్ బ్రేకర్ మరమ్మతులకు గురై రూపురేఖలు కోల్పోయిందని తెలిపారు. ఈ స్పీడ్ బ్రేకర్‌ను బలోపేతం చేయాలని, మార్కింగ్ వేయాలని ఇప్పటికే పలు దఫాలు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదని రాచపాలెం గ్రామస్తులు వాపోతున్నారు.

వాహనాల వేగాన్ని నిరోధించాలి

కంకర తరలింపునకు లారీ డ్రైవర్లు పోటీపడి వాహనాలను మితిమీరిన వేగంతో తమ గ్రామ మీదుగా సత్యవేడుకు తీసుకెళుతున్నారని, ఉదయం, సాయంత్రం వేళల్లో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచు కొస్తుందో అయోమయ పరిస్థితి నెలకొందని తెలిపా రు. స్పీడ్ బ్రేకర్లను బాగు చేయాలని ఆర్అండ్‌బి శాఖ అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేక పోయిందని తెలిపారు.

స్పీడ్ బ్రేకర్లకు మరమ్మతులు చేయాలి

ఈ నేపథ్యంలో శ్రీ సిటీ పోలీసులు, ఆర్అండ్‌బి శాఖ అధికారులు తక్షణం స్పందించి స్పీడ్ బ్రేకర్లకు మరమ్మతులు చేయాలని రాచపాలెం గ్రామస్తులు కోరుతున్నారు. వారం రోజుల్లోపు అధికారులు చర్యలు తీసుకోకపోతే ఈ మార్గంలో అన్ని వాహనాలను ఆపివేసి రాక పోకలను అడ్డుకుంటామని రాచపాలెం గ్రామానికి చెందిన ఆర్ నటరాజన్, ముని చంద్రయ్య, గజ, పి మణి, రమణయ్య, సుమలత, ప్రియాంక, చెల్లమ్మ హెచ్చరించారు.

ఆదర్శ పాఠశాల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం



ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ బిటి శ్రీదేవి

ప్రజాశక్తి-యర్రావారిపాలెం: మండలంలోని ఆదర్శ పాఠశాలలో 2024-25 విద్యా సంవత్సరం ప్రవేశానికి ఇంటర్మీడియట్ మొదటి సంవత్సం విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవచ్చని ప్రిన్సిపల్ బిటి శ్రీదేవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదర్శ పాఠశాలలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసి, సీఈసీ కోర్సులకు సంబంధించి ఆంగ్ల మాధ్యమంలో ఉచిత ప్రవేశాలు కల్పిస్తున్నామని ప్రిన్సిపల్ పేర్కొన్నారు. మార్చి 28 నుంచి మే 22 వరకు ఓసి, బిసి, ఈడబ్ల్యూఎస్, విద్యార్థులకు రూ.200, ఎస్సీ ఎస్టీ విద్యార్థులకు రూ.150 దరఖాస్తు రుసుము చెల్లించాల న్నారు. అనంతరం విద్యార్థికి కేటాయించే జనరల్ నెంబర్ ఆధారంగా వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, మార్కులు, మెరిట్, రిజర్వేషన్, రూల్స్ ప్రకారం ప్రభుత్వ ఆదేశానుసారం ప్రవేశాలు ఉంటాయని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ పేర్కొన్నారు.

అనారోగ్య బాధితురాలికి ఆర్థిక సాయం



అనారోగ్య బాధితురాలికి ఆర్థిక సాయం అందిస్తున్న దాత

ప్రజాశక్తి -కోట : అర్హులై ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ తమ వంతు వెంకటగిరి సాహెబ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం చేయడానికి కృషి చేస్తానని కోట ఎంపీటీసీ, సచివాలయాల మండల కోఆర్డినేటర్, వెంకటగిరి సాహెబ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్, తిరుపతి పార్లమెంట్ నియోజకవర్గ మైనార్టీ సెల్ కార్యదర్శి షేక్ మొబీన్ బాష పేర్కొన్నారు. సోమవారం కోట మండలంలోని శ్యామసుందరపురం గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఎస్థాని బాష భార్య జరీనా అనారోగ్యంతో ఉండడంతో ఆపరేషన్ ఖర్చుల నిమిత్తం ఐదువేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. షేక్ మొబీన్ బాష మాట్లాడుతూ గతంలో కూడా వెంకటగిరి సాహెబ్ చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యం లో మరెన్నో సేవా కార్యక్రమాలు చేశామని గుర్తు చేస్తూ అందులో భాగంగానే ఆటో డ్రైవర్ ఎస్థాని భార్య జరీనాకు ఆర్థిక సాయం అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్ , యూనియన్ సభ్యులు, ముస్లిం సోదరులు షరీఫ్, సాహెబ్, ఇలియాజ్ బాష అబ్దుల్లా, అమీర్ బాష, అన్సర్ బాష పాల్గొన్నారు.

ఎథిక్స్‌పై అవగాహన

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ఎస్ వి వైద్య కళాశాల అదనపు వైద్య విద్య సంచాలకులు, ప్రిన్సిపాల్ డాక్టర్ చంద్రశేఖరన్ ఆధ్వర్యంలోఎస్వీ వైద్య కళాశాల భువన విజయం ఆడిటోరియ పీజీ వైద్య విద్యార్థులకు మెడికల్ ఎథిక్స్ పై అవగాహన నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ ఎథికల్ మెంబర్ ప్రొఫెసర్ డాక్టర్ రాయపు రమేష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై ఎస్వీ వైద్య కళాశాల పీజీ వైద్య విద్యార్థులకు వైద్యంలో అనుసరించవలసిన పద్ధతులు, వాటి ఆవశ్యకతను గురించి అన్ని విభాగాల పీజీ వైద్య విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య విద్య లోని ఎప్పటికప్పుడు వస్తున్న , కొత్త కొత్త వ్యాధులు, మెడికల్ టెక్నాలజీ తో ఎదుర్కోవలసిన వాటిలోని ఆవశ్యకతను, ప్రజలకు, రోగులకు అందించవలసిన వైద్యం పై చర్చ సమావేశ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు అందిస్తున్న వైద్యంలో నియమ నిబంధనలకు అనుసరించి, మన వైద్యం చేస్తున్నామా లేదా అని ప్రతి ఒక్క పీజీ వైద్య విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని ఆయన తెలిపారు. రాబోవు రోజుల్లో వైద్యంలో విప్లతికమైన మార్పులు వస్తున్న సందర్భాలలో పాటించవలసిన, నియమ నిబంధనల గురించి పీజీ వైద్య విద్యార్థులకు ఎథిక్స్ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో క్లుప్తంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కిరీటి, అన్ని విభాగాల పీజీ వైద్య విద్యార్థులు, విభాగాధిపతులు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, ప్రసూతి వైద్యశాల డాక్టర్ ఉమాదేవి పాల్గొన్నారు.

సమన్వయకర్తగా ఏం చేశావో చెప్పు?

వైసిపి నియోజకవర్గ సమన్వయ కర్తకు మెట్టుకూరు ప్రశ్న

పజాశక్తి -వెంకటగిరి రూరల్ : 'పార్టీ సమన్వయ కర్తగా నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి ఏమి చేశారో చెప్పాలని వైసిపి రెబల్ అభ్యర్థిగా పోటీ చేయనున్న మెట్టుకూరు ధనంజయ రెడ్డి తనదైన శైలిలో నేదురుమల్లిపై విరుచుకుపడ్డారు. వెంకటగిరి నియోజకవర్గ వైసిపి రెబల్ అభ్యర్థిగా పోటీ చేయనున్న మెట్టుకూరు ధనంజయ రెడ్డి తనదైన శైలిలో నేదురుమల్లిపై విరిసిపడ్డారు. సోమవారం నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి వైసిపి నాయకులు కార్యకర్తలతో వెంకటగిరి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. వెంకటగిరి పోలేరమ్మ కి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్నారు. అనంతరం ఎస్సార్ గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో వెంకటగిరి నియోజకవర్గ పరిశీలకులుగా వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నియమిస్తే వారి సూచనలు ఆలోచన మేరకు మున్సిపాలిటీ ఎన్నికల్లో 25 కి 25 వార్డులను గెలిపించి ముఖ్యమంత్రికి కానుక ఇచ్చారని, ఎంపీటీసీలు జడ్పిటిసి లను ఎంపీపీగా నియమించడంలో ప్రముఖ పాత్ర వహించానని అలాంటి తనను రాంకుమార్ రెడ్డి చెడ్డి గ్యాంగ్ తో పోల్చడం సరికాదన్నారు. " నువ్వు చెడ్డీలు వేసుకున్నావేమో? నేను పంచికట్టుకొన్నాను" అని తెలిపారు. ఈ నియోజకవర్గాన్ని ప్రజలను కాపాడాలని ఉద్దేశ్యంతో నాయకులు మనోభావాలను వైసిపి పై ఉన్న నమ్మకాన్ని, మీపై ఉన్న వ్యతిరేకతను పరిశీలించి సేవ్ వెంకటగిరి అనే నినాదంతో ప్రజల ముందుకు వచ్చానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు కలిమిలి రాంప్రసాద్ రెడ్డి, శివారెడ్డి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బహుజనులకు రాజ్యాధికారం రాకపోవడానికి పెత్తందారులే కారణం: బిఎస్‌పి

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్రంలో దశాబ్దాలుగా ఎన్నికలు జరుగుతున్న నేటికీ బహుజనులకు రాజ్యాధికారం రాకపోవడానికి పెత్తందారుల పార్టీలే కారణమని, పెత్తందార్ల పార్టీల వైపు ఉంటే బహుజనులకు ఎప్పటికీ న్యాయం జరగదని మాజీ తెలంగాణ సిఐడి డీజీపీ, బిఎస్పి ఆంధ్రప్రదేశ్ ఇన్‌ఛార్జి పూర్ణచంద్ర అన్నారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో బహుజన సమాజ్ పార్టీ రెండో విడత అసెంబ్లీ అభ్యర్థులను ప్రకటించారు. ఈ సందర్భంగా పూర్ణచంద్ర మాట్లాడుతూ రాయలసీమ పరిధిలో 63 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని, అందులో 40 రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారే ప్రాతినిధ్యం వహిస్తున్నారన్నారు. దీన్ని చూస్తేనే బహుజనులకు ఎంతటి ప్రాధాన్యత రాయలసీమలో ఎంత ప్రాధాన్యత ఇస్తున్నారో తెలుసుకోవచ్చన్నారు. 10 శాతం లేని సామాజిక వర్గం వారు 40 స్థానాల్లో ఉన్నారంటే వారి వెనుక మాయ మాటలు విని ఉన్న బహుజనులు ఉన్నారన్నారు. 63 స్థానాల్లో ఒక ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన వారు కూడా అసెంబ్లీలో అడుగుపెట్టనివ్వలేదన్నారు. 130 కులాలు ఉన్న బీసీ సామాజిక వర్గానికి చెందిన వారు 63 నియోజకవర్గాల్లోఐదురుగురు మాత్రమే ఉన్నారని, బలిజలకు సంబంధించి ఒక్కరే ఉన్నారన్నారు. 130 బీసీ కులాల్లో 120 కులాలకు సంబంధించిన వారు అసెంబ్లీలో అడుగు పెట్టలేదంటే వివక్ష ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవాలన్నారు. బహుజనులు మేల్కొని రాజ్యాధికారమే లక్ష్యంగా చైతన్యవంతులై బీఎస్పీకి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు పరంజ్యోతి, మాజీ న్యాయమూర్తి గుర్రప్ప, బిఎస్పి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భాస్కర్ రెడ్డి సేవలో అధికారులు తరిస్తున్నారు :పులివర్తి నాని

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి సేవలో అధికారులు ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినా తరిస్తూనే ఉన్నారని, దీని ప్రతిఫలం అనుభవించక తప్పదని టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని హెచ్చరించారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎన్నికలకు నియమావళిని తప్పకుండా పాటించాల్సిన అధికారులు అధికార పార్టీకి ఒకరకంగా, ప్రతిపక్షాలకు మరో రకంగా నిబంధనలను అమలు చేస్తున్నారన్నారు. ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసి టిడిపి కార్యకర్తలపై భౌతిక దాడులు చేయాలని ఉసిగొల్పడం మంచి పద్ధతి కాదని, దమ్ముంటే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి తనతో తలపడాలని సవాల్ విసిరారు. చంద్రగిరి నియోజకవర్గంలో అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న తనకు వైసీపీలో ఉన్న నాయకులు సహకరించాలని కోరారని తెలిపారు. 2019 ఎన్నికల్లో కుల, మతాల మధ్య చిచ్చులు పెట్టి గెలుపొందిన చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మళ్లీ ఇదే పంథాను అనుసరిస్తున్నారన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో ఐదు మండలాలలో విజిలెన్స్ కమిటీలను ఏర్పాటు చేశారని, అందరూ ఎమ్మెల్యే చెవిరెడ్డి దగ్గర ఉన్న వారేనని దీనిపై ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. గడిచిన పదేళ్లుగా ఎమ్మెల్యే చెవిరెడ్డి కోసం పని చేసిన కార్యకర్తలకు చెరువు పోరంబోకు భూములు, ప్రభుత్వ స్థలాల్లో ఇల్లు నిర్మించుకోవాలని చెప్పడం వారిని మోసం చేసినట్టే అన్నారు. భూ కబ్జాలపై ఉమ్మడి టిడిపి అధికారంలోకి రాగానే తగిన విచారణ చేయించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఇకనైనా ప్రభుత్వాధికారులు మేల్కొని ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు విధులు నిర్వహించాలని సూచించారు. ఈ విలేకరుల సమావేశంలో తిరుపతి రూరల్ మండల టిడిపి అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మధు పాల్గొన్నారు.

కోలాహలంగా హోలీ వేడుకలు



పుత్తూరు టౌన్ లో

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : మార్వాడీలు హోలీ పండుగను సోమవారం పుత్తూరు పట్టణంలోను, చుట్టుపక్కలలోనూ వారి దుకాణాలను మూసివేసి ఉత్సాహంతో యువకులు , మహిళలు, పిల్లలు కలసి హోలీ పండుగను ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా రంగులు చల్లుకొని కేరింతలతో ఘనంగా నిర్వహించారు. తరువాత ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించుకుని మధ్యాహ్నం ప్రతి ఒక్కరూ అన్నాదానం, పిండి వంటలతో పంపిణీ చేసుకున్నారు. ప్రతి సంవత్సరం మార్వాడీలు ఈ పండుగను పెద్ద ఎత్తున నిర్వహించడం ఆనవాయితీగా నిర్వహి స్తున్నారు.

రేణిగుంట :కేశవరెడ్డి ఈఎం స్కూల్ కుక్కల దొడ్డి గ్రామం, మామండూరులో వున్న కేశవరెడ్డి విద్యా సంస్థలో హోలీ సంబరాలు సోమవారం నిర్వహించారు.విద్యార్థులంతా ఆనందంతో చిందులు వేస్తూ రంగులు చల్లుకుంటూ సంబరాలు చేసుకున్నారు. విద్యార్థులంతా ఆకృతులతో మానవహారాలుగా ఏర్పడి నృత్యాలు చేస్తూ పాటలు పాడుతూ వ్యక్తపరిచారు.ఈ సందర్భంగా కేశవరెడ్డి విద్యాసంస్థల ఫౌండర్ ఛైర్మన్ కేశవ రెడ్డి మాట్లాడుతూ భారతీయులకు ప్రతి పర్వదినం ప్రత్యేకమైనదే .భారతీయ సంస్కృతి ఎంతో ఉన్నత ఉదాత్తమైనదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



రేణిగుంట లో

క్రైం న్యూస్

యువకుడు ఆత్మహత్య

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన సోమవారం తిరుపతిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. అనంతపురం జిల్లా విడపనపల్లి మండలానికి చెందిన వీరేష్ (24) కొంతకాలంగా కూలీ పనులు చేసుకుంటూ ఈస్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలోనే కట్టకిందపల్లిలో జీవనం సాగిస్తున్నాడు. అనారోగ్యంతో ఉన్న తన తండ్రికి అప్పులు చేశాడు. అప్పులు తీర్చలేక మనస్థాపాన్ని గురైన వీరేష్ సోమవారం మద్యం సేవించి తానున్న ఇంటిలోనే ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మద్యం మత్తులో తన మిత్రుడు శంకరుకు తాను చనిపోతున్నానని ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చి ఆత్మహత్య చేసుకున్నాడు. వెంటనే స్నేహితుడు ఆ ఇంటికి సమీపంలోనే ఉన్న మృతుడి అక్క బావకు సమాచారం అందించాడు. వారు ఇంటికి వచ్చే సరికి వీరేష్ ఉరికి వేలాడుతున్నాడు. హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే అతను మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడి అక్క సునీత ఫిర్యాదు మేరకు పోలీసులు అక్కడికి చేరుకొని, మృతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం రుయాకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బీసీల సత్తా ఎన్నికల్లో చూపుదాం: రుద్రకోటి



మాట్లాడుతున్న నాయకుడు రుద్రకోటి సదాశివం

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం): రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ సామాజిక వర్గానికి చెందిన వారిని అధికార వైసిపి చిత్ర హింసలకు గురి చేస్తూ హత్యలు చేస్తున్నారని, రానున్న ఎన్నికల్లో బీసీల సత్తా చూపి వైసీపీని ఇంటికి పంపుతామని టిడిపి తిరుపతి పార్లమెంటు బిసి సెల్ అధ్యక్షులు రుద్రకోటి సదాశివం హెచ్చరించారు. సోమవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బీసీలను అనగదొక్కే ప్రయత్నంలో భాగంగా వివిధ రకాలుగా హింసించి హత్యలు చేయిస్తున్నారని అధికార పార్టీపై మండిపడ్డారు. ఇటీవల కడప జిల్లాకు చెందిన సుబ్బారావు, పద్మావతి, వినయ కుటుంబ సభ్యులకు సంబంధించిన స్వయార్జితమైన భూమి సర్వేనెంబర్ 21/87/2 లో 3.10 ఎకరాల భూమిని స్థానిక వైసిపి నాయకులు ఆన్లైన్లో పేరు మార్చి చివరికి ఆ కుటుంబం మూకుమ్మడి ఆత్మహత్యకు పాల్పడేలా చేశారన్నారు. ఈ ఘటనపై ముఖ్యమంత్రి స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటూ కోల్పోయిన వారి కుటుంబ సభ్యులకు చేర్చే విధంగా నిర్ణయం తీసుకోవాలన్నారు. వైసిపి దృష్టిలో సామాజిక న్యాయం అంటే బీసీలను టార్గెట్ చేసి హత్య చేయడమేనా? అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సత్తు మధుసూదన్ యాదవ్, జగన్నాథం, భక్తవత్సలం, రామయ్య, సత్యవతి, అశోక్ పాల్గొన్నారు.

ఆదరించండి..అభివృద్ధి చేస్తా..

లక్ష్మీ సాయి ప్రియ



ప్రజాశక్తి -వెంకటగిరి : తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గం టిడిపి అభ్యర్థి లక్ష్మీ సాయి ప్రియ హోలీ పండుగ శుభ సందర్భంగా వెంకటగిరి పోలేరమ్మ ఆశీస్సులతో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మొదట బంగారు పేట ఒకటవ వార్డులో ప్రచారం ప్రారంభించారు. ఒకటో వార్డు ప్రజలు ఆమెను గజమాలతో ఆహ్వానించారు. ఎన్నికల ప్రచారంలో ఉమ్మడి అభ్యర్థి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ తనను ఆదరించాలని కోరారు. మాజీ శాసన సభ్యులు కురుగోండ్ల రామకృష్ణ మాట్లాడుతూ వెంకటగిరి ప్రజలకు ఎల్లవేళలా అందు బాటులో ఉంటూ డబల్ ధమాకా గా పని చేస్తామన్నారు. నిత్యం ప్రజలకు అందు బాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు గంగాధరం, టిడిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంగోడు నాగేశ్వరావు, నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

వైసిపి నాయకుల ప్రచారం

బుచ్చినాయుడు కండ్రిగ: మండలంలోని మంగళవారం ఉదయం ఎనిమిది గంటల 30 నిమిషాలకు సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి నూకతోట నూక తోటి రాజేష్ ఎన్నికల ప్రచార నిమిత్తం నీరు పాక కోట నుండి ప్రారంభమై పంచాయతీ కాంపాళం పంచాయ తి కుక్కం బాకం పంచాయితీ గాజుల పెళ్లూరు పంచాయతీలో ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ జడ్పిటిసి ఎంపిటిసిలు సర్పంచులు సింగర్ విండో ప్రెసిడెంట్ సచివాలయం కన్వీనర్లు గృహసారధిలో మీడియా మిత్రులు వైయస్సార్ కుటుంబ సభ్యులు కార్యకర్తలు భారీగా తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని బుచ్చినాయుడు కండ్రిగ మండలం వైఎస్ఆర్సిపి కన్వీనర్ ఆరని విద్యానాథరెడ్డి కోరుతున్నారు.




ఏర్పేడు: ఏర్పేడు పంచాయతీలో సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి కుమార్తె పవిత్ర రెడ్డి ఇంటింటి ప్రచారం చేశారు. జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాలను వివరించారు. పెన్షన్, అమ్మ ఒడి, పిల్లలకు నాణ్యమైన చదువు ఇలా ఎన్నో అందాయని మళ్లీ జగన్మోహన్ రెడ్డిని అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిషోర్ రెడ్డి, రమణయ్య యాదవ్, వైస్ ఎంపీపీ జనార్దన్ రెడ్డి, కో ఆప్షన్ నెంబర్ బత్తి శెట్టి, సింగల్ విండో ఛైర్మన్ జనార్దన్ యాదవ్, సర్పంచ్ శివయ్య, ఎంపీటీసీ గౌరమ్మ, వైసిపి నాయకులు, సర్పంచులు, ప్రజలు పాల్గొన్నారు.

కంప్యూటర్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ సదస్సు

ప్రజాశక్తి - క్యాంపస్ : జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలోని కంప్యూటర్ సైన్స్ విభాగ ఆధ్వర్యంలో ట్రెండ్స్ అండ్ టెక్నాలజీస్ రిలేటెడ్ టు సాన్స్క్రిట్ అండ్ కంప్యూటర్ సైన్స్ అనే అంశంపై జాతీయ సదస్సును సోమవారం విశ్వవిద్యాలయం రమారంజన్ ముఖర్జీ ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలులోని ఐఐఐటి డిఎమ్ డైరెక్టర్ ప్రొ డివిఎల్ఎన్. సోమయాజులు విచ్చేసి, విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ ప్రొ.జి.యస్.ఆర్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ ప్రొ.ఆర్.జె.రమాశ్రీ, ముఖ్య అతిథులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ రిజిస్ట్రార్ ప్రొ ఆర్.జె.రమాశ్రీ, స్కూల్ ఆఫ్ ఎడ్యుకేషన్ డీన్ ప్రొ.ఎన్.లత, డీన్ స్టూడెంట్ వెల్ఫేర్ ప్రొ.ఎస్.దక్షిణామూర్తి శర్మ, కన్వీనర్‌గా ప్రొ బి చంద్రశేఖరం పాల్గొన్నారు.

మధుసూదన్ రెడ్డికి డాక్టరేట్



ప్రజాశక్తి - క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని ఎడ్యుకేషన్ విభాగం పరిశోధక విద్యార్థి గాజులపల్లె మధుసూదన్ రెడ్డికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణ అధికారి మూడే దామ్లా నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. వర్సిటీలోని ఎడ్యుకేషన్ విభాగానికి చెందిన విశ్రాంత అధ్యాపకులు ఆచార్య వి. దయాకర రెడ్డి పర్యవేక్షణలో "ఇన్ఫ్లుయన్స్ ఆఫ్ అడ్జస్ట్మెంట్ ప్రాబ్లమ్స్ అన్ ది అచీవ్మెంట్ ఆఫ్ యస్.సి స్టూడెంట్స్ ఇన్ రెసిడెన్షియల్ అండ్ నాన్- రెసిడెన్షియల్ స్కూల్స్" అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటీకి సమర్పించినట్లు వెల్లడించారు. ఆయన పలు జాతీయ, అంతర్జాతీయ పరిశోధనా జర్నల్స్‌లో అనేక పరిశోధన వ్యాసాలను ప్రచురించారు. ఇందుకు ఆయనకు ఎస్వీయూ పిహెచ్‌డి ప్రదానం చేసింది. మధుసూదన్ రెడ్డికి డాక్టరేట్ అవార్డు రావడం పట్ల పలువురు ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలిపారు. జి. మధుసూదన్ రెడ్డి ప్రస్తుతం సిదార్థ బి.ఇడ్ కాలేజి, నెల్లూరులో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తున్నారు.

మల్లం నాగరాజు ఆదరణ కూడికకు బొల్లినేని

ప్రజాశక్తి -శ్రీకాళహస్తి రూరల్: మండలంలోని రాచగున్నేరి గ్రామ పంచాయతీ ఛటర్జీ నగర్‌లో సోమవారం మల్లం నాగరాజు ప్రథమ వర్ధంతి కూడికను వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. కుటుంబ సభ్యుల ఆహ్వానం మేరకు రాచగున్నేరి పంచాయతీ మాజీ సర్పంచ్, జె.కె స్టీల్స్ అధినేత, టిడిపి సీనియర్ నాయకులు బొల్లినేని జగన్నాథం నాయుడు కార్యక్రమంలో పాల్గొన్నారు. మొదట మల్లం నాగరాజు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమి మీద పుట్టిన ప్రతి మనిషి ఏదో ఒక రోజు మృతి చెందాల్సిందే అని తెలిపారు. సుఖ దుఃఖాలలో ప్రతి ఒక్కరూ సహోదర ప్రేమ కలిగి నడుచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చటర్జీ నగర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

రేపు ప్రజా గళం: గాలి భానుప్రకాష్

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : ఈ నెల 27న బుధవారం పుత్తూరు కార్వేటి నగర్ రోడ్ లో కాపు వీధి కూడలిలో నిర్వహించనున్న ప్రజాగళం సభకు టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రానున్నారని, ఈ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ నగరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి గాలి భాను ప్రకాష్ పేర్కొన్నారు. సోమవారం పుత్తూరు టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు పర్యటనలో టిడిపి, కూటమి ఉమ్మడి పార్టీ నాయకులు రావాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి పుత్తూరు పట్టణ అధ్యక్షులు గాలి జీవరత్నం నాయుడు, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎన్ ఎన్ ధనపాల్, చిత్తూరు పార్లమెంటరీ తెలుగు యువత అధికార ప్రతినిధి చినబాబు, రాష్ట్ర వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి డిఎస్ గణేష్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ బిసిఆర్ యుగంధర్, షణ్ముగం రెడ్డి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.